# TELESCOPE

A QUARTERLY LITERARY AND ART MAGAZINE



ISSUE 7, NOVEMBER 2024

A RETROSPECTIVE - SELECTED WORKS - BILINGUAL - PHOTOGRAPHS

School of Emerging Writers
TGSWREIS

We sincerely thank

Dr. VS ALAGU VARSHINI, IAS

Secretary, TGSWREIS

## *Exclusive Poetry Edition*

From visual to textual, this retrospective exclusively captures the poetic expression in beautiful water colour floral art enhancing the subtlety of expression from the faculty and young minds of TGSWREIS. And as ever, no matter what the language or subject is, there arises a beautiful thrive to engage and express the human condition.

# *Letter to the Readers*

To exist, is to create. We wish our young souls to become creators of stories —stories that talk that sing, that move; stories that show and wish to be seen. The Telescope Magazine is enthralled by the essential vision, which is to democratise creativity: to let the minds of our up-and-coming generation of story-tellers delve into every possible dimension of thought, to let their imagination unfold the 'very own' narratives and to let their expression be channeled around ways which leave a liberal room to manoeuvre in the process of self-discovery.

This magazine project is keen to reconnoiter the process of sharing common imagination and how such a united creative spirit eventually shapes assertiveness among students towards thought. Academics establish strict frontiers; sometimes, institutionalise the charisma of growing and learning within the classroom contexts. Nevertheless, no one is better than a mentor who can map through the mental geography of student community. As a diverse range of skills among students are ceasing to evolve due to a lack of diversity in opportunities— primarily in the arts — one needs to choose to be disquiet about limiting someone's potential by not creating opportunities. Because, as teachers and leaders, we need to create spaces; spaces that accommodate all variety of talents. For that reason, an initiative as this becomes instrumental in constructing one's own creative capabilities outside the traditional framework of academics; discovering and trusting their own selves as capable individuals. We therefore, dream of a liberal space where the boundaries of language, of genre and of subject are discerningly alleviated, helping students stand up to their own individual and collective anxieties.

The famous martial artist, cultural icon and often ideally referred to as "artist + philosopher", Bruce Lee states, "You must be shapeless, formless, like water. When you pour water in a cup, it becomes the cup. When you pour water in a bottle, it becomes the bottle. When you pour water in a teapot, it becomes the teapot. Water can drip and it can crash. Be water, my friend." 'To be water', as Bruce Lee unequivocally suggests, be the life-force of this endeavour; be immeasurably accommodative of everything and every infinitesimal idea sparkling far away in the imaginative minds of this young generation. Discover the brightest and the farthest stars. Welcome to exclusive poetry edition of the Telescope Magazine!

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers,
TGSWREIS.

*Chief Editor*

Dr. K. Sandhya Deepthi

Coordinator,
School of Emerging Writers

*Associate Editor*

Ms. Sathvika Dyagali

Alumna, TGSWREIS
Author of ‘Neeli Swapnaalu’ &
‘Swecha Binduvulu’

*Illustrations by*

Ms. Kurma Srilekha

B.A III Year
TGSWRDC, Nizamabad

## *About the Artist*



Kurma Srilekha has offered the most sublime water colour floral art for the exclusive poetry edition of the Telescope Magazine, Issue 7. Her parents are Kurma Mohan and Kurma Suvarna. Her siblings are Pravalika and Abhilash. She hails from Thogita village, Haveli Ganpur Mandal, Medak district. She is currently pursuing BA II year at TSWRDC, Nizamabad. Her interests include painting, dancing, playing games and reading books. She is inspired by "Bhagavathgita" and "Mahabharata." Srilekha says, "I feel that a fabulous art is produced only when the artist's profound interest is portrayed. This is my second work for which I did artwork, the first being Nishitha's collection of short stories, "Gurthimpu." As I worked on the poems, I witnessed a panorama of ideas, questions and emotions of various themes portrayed in this magazine. I completely engaged myself in producing this artwork and I am very glad that I am able to successfully finish it. I truly thank all the contributors for making me part of their wonderful poetic imagination."

Kurma Srilekha
BA III year
TGSWRDC, Nizamabad

Issue 7, November 2024

# Don't

1

Don't cry!
When you are in problems, and
when you are insulted by someone

Don't be sad!
When you didn't reach your goal and
when you lose someone from your life

Don't fear!
When you are in dark place and
when you are travelling alone

Don't be happy!
When you win something and
when you are appreciated by someone

Don't be so excited!
When you are so closer to someone and
when you meet new people in your life

Don't argue!
When your words have no value and
when you are in anger



*A. Chandana*

# Why?

Yes, 'am an orphan,
There is a moon in the sky,
But there is no spoon to feed me! Why?

Yes, 'am a sculpture,
I have the right to design the idol of God,
But I have no right to touch it! Why?

Yes, 'am in old age,
Every family needs my guidance,
But they treat me like a kite! Why?

Yes, 'am a widow,
The lost one never comes back,
But I am allowed to live fully! Why?



*A. Chandana*
*B.Com. (CA) II*
*TGSWRDC, Nizamabad*

# Never Found 2

After the cataclysm,
I pierced my eyes blind.
Into a chasm I wander.
Never asked, never got,
Love was fickle and erratic.
Woke up and never found.
Despising dawn, I ate worms,
Lying and foreboding.
Cursed to curve, decayed and dead.

*Vinod Ajmeera*

# If I Were You

In the darkest abyss,
Underneath the gloom and gnash of this world,
I lay curled and bleached
With my sea-washed sorrow!

As a poem begotten by a dazed mind,
A slipshod rhyme; An eerie connotation.
Wondering with a luminous appliance,
If only I were you, O Death!



Strange sorrow of an estranged soul;
Drawn to answer the intermittent knocks,
But scared to loose the slumber.
If only I were you, O Life!

Of a suburban disposition and sun-skinned bird;
Lost into the layers of delusion.
What an abstraction! This despondency.
Be me, O Wind!

Frigid void, this world.
Seasoned warfare and years of bloodshed.
All hearts remain un-solaced,
Let me be you once, O War!

A livelong dream, A steep night,
For all unions and partings,
As long as I dance, I dream
If I were you.

*Vinod Ajmeera*

# Privation of Love

I raised my hand in the wilderness
For the scant love that there was.
Everyone scraped as much as they could,
But it filled their hearts naught.

Love declined, love endangered,
All rampaged naked under the sun, searching for love.
We looked into ourselves; Only blood but no love.
Lovers bereaved, their hearts bleeding. But love never came.

They began growing love in dirt,
Once a sapling then a wilted mess.
Some tried to sing love, but invain.
Privation of love was in the air.

When few were left, love fell on the mountain of Sadness.
All ran, twisted and tricked, dazed and dead to touch one.
But alas, love played a trick again.
Sadness vanished and another handful died.

As the dusk fell, love started growing on the earth.
Everyone started scraping with their nails.
Wizened hands touched love and became young.
I raised my hand to the sky and one love fell,
As I held it to my heart it pierced me to death!

*Vinod Ajmeera*
*Student of Mathematics and Computing*
*IIT BHU, Varanasi*

# కవిత

3

నా ఊహల కందని కోరికలతో కవిత రాయాలనుకున్న
ఎన్నో వర్ణాలు ఏరుకొని కవిత రాయాలనుకున్న
అనేక పద చిత్రాలు కూర్చుకొని కవిత రాయాలనుకున్న
కానీ, కరుణలేని హృదయం లోకి కవిత ఎలా వస్తుంది?

# జీవితం

ఇంతేనా – జీవితం
ఆశ – నిరాశల జీవితం ఇంతేనా,
జీవికి మాయ – తరువుకు ఛాయ
కడలిలో కెరటం లాగా
ముడిపడి ఉన్నవి అనాదిగా
ఎన్నో జన్మల పునాదిగా
ఇంతేనా – జీవితం
పోయిన క్షణము – తిరిగి రాదు
లేచిన కెరటము – పడకపోదు
మారని మనసు – చీకటి గృహము
మరణ వేదనకు నిలయము
ఇంతేనా – జీవితం
సూర్యుడు పుట్టుక తూర్పు అయినా
ఏరోజు కారోజు మార్పేగా,
మార్పే ఉదయ సోయగము
మారే మనసే సౌజన్యము
ఎంతో ఉంది – జీవితము
ఇంకెంతో ఉంది – జీవితం.



*K. Rajitha*

# వాక్యము

పదాలతో పొందు కుదిరితే బాగుండు
పదాల అంతరంగం నేనెరిగితే బాగుండు
పదాల ప్రవాహాన్ని నావైపు
తిప్పుకోగలిగితే బాగుండు
పదాల కాలువలో నేను పారిన బాగుండు
పదాల జీవనాడిని నేను పట్టుకోగలిగితే బాగుండు
పదాలతో వాక్యం అనే భవనాన్ని కట్టడానికి
పదాలతో మైత్రి చేయదలిచాను.

# కృష్ణా

మమతుంది, మాయుంది,
ప్రేమ ఉంది, పాశముంది,
అభియోగాల అరచేతి రాతుంది,
క్షణమైన మరపురాని
నీ నామస్మరణుంది కృష్ణా!

మనసున తాపాలు, మహిలో కలహాలు,
మనుషుల నడుమ, మారణ హోమాలు,
అన్నిటినీ దూరం చేసే పరమౌషధమే
నీ నామామృతం కృష్ణా!

*K. Rajitha*
*DL in Telugu*
*TGSWRDC, Nizamabad.*

# The Day of Judgement 4

Dont make fun about people around
you might unknowingly hurt someone,

It doesn't matter how close you are with others
be sensitive towards their feelings,

Be kind towards others, don't hesitate to help,
carry a pleasant attitude,

Always pray with a willing heart
be thankful to God,

Remember the day of judgement
It is going to come in each of our lives,

Life is very short and passes by quickly
We die one day and stand in front of God,

How can we face God?
By doing mistakes again and again,

The judgement day is the final day
people get drenched in their own sweat,

Sun comes closer to earth
some relax in the shade of the tree,



people forget their relation too,
as they are tensed about their judgement,

The poor will get a chance first
the rich must wait for their turn,

We may forget everything we have done
but God has recorded it all,

Our mistakes are displayed in front of our eyes,
We are worried what punishment we would receive!

Therefore, be prepared for the day
and think many times before doing something.

*Mehroz Sultana*

# ماں

زندگی کی راہوں میں مشکلوں کا ہونا
ایک طرف ما کی محبّت کا ہونا

آپ جانتی نہیں ہے اپنی قیمت
آپ جنسکتی ہیں اپنی ماں کو یاد کرکے

میں نے مار بھی کھائی آپکا دل بھی دکھایا
چاہا نہ تھا اس دنیا کے ساتھ نے کردیا

جب آپ مسکراتی ہیں جنّت دکھایی دیتی ہے
کامیاب محسوس کرتی ہوں آپکی مسکراہٹ سے

بات یہ ہے کے زندگی میں سب سے مشکل کام
اپنے ماں باب سے دوری برداشت کرنا

اگر کوئی پوچھے میرے خواہش ماں
آپکے اور پاپا کے ساتھ ساری زندگی گزرنا چاہوں



*Mehroz Sultana*

# Maa

Zindagi ki Rahoon main mushkilon ka hona
Aik taraf maa ki muhabbat ka hona

Aap janti nahi hai apni Qeemat
Aap jaansakti hain apni maa ko yaad karke

Main ne maar bhi khayi Apka dil bhi dukhaya
chaha na tha is dunia ke saath ne kardiya

Jab aap muskurati hain jannat dikhayi deti hai
kamyaab mehsoos karti hoon apki muskurathat se

Baat ye hai ke zindagi mein sabse mushki kaam
apne maa baap se doori bardasht karna

Agar koi puche mere khwahish maa
apke aur papa ke sath zindagi Guzarana Chahun

*Mehroz Sultana*

# بابا

مجھکو یاد ہے آپکا انگلی پکڈ ک چلانہ
مجھکو یاد ہے آپکا میرے گرنے پر سمبھالنا

دیکھا ہے پریشان میرے بیمار ہونے پر
دیکھا ہے بھٹکتے ہوے اسپتالوں میں

چاہ کر بھی نہ چھوڈی میں نے اپنے خواہش اور زد
معاف کرنے کا شکریہ سمجھنے کا کے میرا بچپن تھا

اپنی محنت کا پیسا میری خواہش میں لگایا
میں نہ واپس کر پاونگی آپکی وہ محبّت لگای

آپکی مسکراہٹ پے میری جان قربان ہے بابا
آپکی مسکراہٹ کے سوا مجھے کچھ اور پسند نہیں آتا

مجھے یاد ہے آپکا میرے زد کرنے پے آپکا مان جانا
مجھے یاد ہے میرے رونے پی دکان لے جانا
آپکی مسکراہٹ پے میری جان قربان ہے بابا
آپکی مسکراہٹ کے سوا مجھے کچھ اور پسند نہیں آتا

مجھے یاد ہے آپکا میرے زد کرنے پے آپکا مان جانا
مجھے یاد ہے میرے رونے پی دکان لے جانا



*Mehroz Sultana*

# Baba

Mujhko yaad hai apka Ungli pakad kar chalana
Mujhko yaad hai apka mere Girne Parsambhalna

Dekha hai Pareshan mere bhimaar hone par
Dekha hai bhatakte hue Aspitalon mai

Chahkar bhi na chodi mai na apne khwahish aur zid
muaf karne ka shukriya samajhne ka ke mera bachpan tha

Apne mahnat ka paisa meri khwahish main lagaya
Main na wapas kar, paungi apki wo muhabbat lagayi

Apki Muskurahat pe mere jaan qurbanhai baba
Apki muskurahat ke siwa mujhe kuch aur pasand nahi aata

Mujhe yaad hai apka mere zid karne pe maan jaana
Mujhe yaad hai mere Rone pe dukaan le jaana

*Mehroz Sultana*
*MPC III*
*TGSWRDC, Nizamabad*

# అమ్మ

5

నీ ప్రాణం అడ్డుపెట్టి పురుడు పోసావు
నా అల్లరి నీకు ప్రాణం అని మురిసావు

చీకటి లేకుండా వెలుతురినిస్తావు
బాధ లేకుండా ప్రేమను అందిస్తావు

ప్రేమంటే తెలియని వయసులో ప్రేమను పంచావు
నన్ను నీ కడుపులో పెట్టుకొని చూసుకున్నావు

నేను పుట్టగానే నీలో పెరిగిన ఆనందం
నేను బుడి బుడి అడుగులు వేస్తే నీకు వినోదం

నా కోసం నువ్వు గుమ్మంలో ఎదురుచూస్తావు
నా ఆకలిని నాకంటే ముందే పసిగడతావు

నీ ప్రేమ సముద్రమంత
నీ మనస్సు ఆకాశమంత
నీ ఓర్పు శిఖరమంత!



*Vadla Sreeja*

# ప్రకృతి

అందమైన ప్రకృతి
అందాల ఈ జాగృతి
నెమలమ్మ నాట్యాలు
కోయిలమ్మ కూతలు
ప్రకృతిలో పక్షుల రాగాలు
జల జల పారే కాలువల సవ్వడులు
నీలో ఉండే పచ్చదనం
అదే అందరికీ స్వచ్ఛదనం
పచ్చని పంట పొలాలు
ప్రజలకు పంచ ప్రాణాలు
ప్రకృతి మనకు నీడనిస్తుంది
ముసలి వాళ్ళకి చేతిలో కర్రలా నిలుస్తుంది
పుట్టినప్పుడు ఉయ్యాలై లాలిస్తుంది
ప్రకృతిని రక్షిద్దాం
ప్రకృతిని ధ్వంసం చేసేవాడిని శిక్షిద్దాం.

*Vadla Sreeja*
*MSCs III*
*TGSWRDC, Armoor*

# పంచభూతాలు 6

గాలి వీచింది
నీరు పారింది
నిప్పు కాల్చింది
భూమి కదిలింది
ఆకాశం నిలిచింది
ఈ పంచభూతాల సాక్షిగా
ఈ విశ్వం ప్రేమను పంచింది.



*B. Surekha*

# నా జీవితం

సుఖంతో సాగుతున్న
నా జీవితం కష్టాల పాలయింది,
వెలుగులో నడుద్దాం అనుకున్న
నా జీవితం చీకటికి దారితీసింది,
ప్రేమలో ఉందాం అనుకున్న
నా జీవితం ద్వేషంతో ముగిసింది,
తియ్యదనంతో నిండి ఉండాలనుకున్న
నా జీవితం చేదుకి అలవాటైంది,
తెల్లటి పాలలాగా స్వచ్ఛంగా జీవించాలనుకున్న
నా జీవితం నల్లని పక్షిలా మారింది,
ఆటలో గెలుద్దాం అనుకున్న
నా జీవితం పాటలోనూ ఓటమిని చూపింది,
చిన్నప్పుడు ఆకాశంలో ఎగరాలనుకున్న
నా జీవితం పెద్దయ్యాక భూమిలో కలిసింది.

*B. Surekha*

# కోరిక

కోరిక ఎక్కడికైన తీస్కెలుతుంది
కోరిక దేనినైన నిర్ణయిస్తుంది
కోరిక మనిషిని పరవశింపజేస్తుంది
కోరిక మనసును ఆకర్షింపజేస్తుంది
కోరిక మనసులో మాటను గుర్తిస్తుంది.



*B. Surekha*

# మిత్రుల దినం

మిత్రమా,
నేను నీతో ఉన్న అని చెప్పలేను
లేను అని చెప్పలేను
మిత్రమా,
నేను నువ్వు అని చెప్పలేను
నువ్వు నేను అని చెప్పలేను
మిత్రమా,
నీతో మాట్లాడుతాను అని చెప్పలేను
నీతో మాట్లాడలేను అని చెప్పలేను
మిత్రమా,
నేను నీ ధైర్యం అని చెప్పలేను
నీవు నా ధైర్యం అని చెప్పలేను
మిత్రమా,
ఈ మిత్రుల దినం నాడు
నువ్వు నా జ్ఞాపకాలలో ఎల్లప్పుడు ఉండిపోతావని
మనస్పూర్తిగా చెప్పగలను.


*B. Surekha*
*B.A. III*
*TGSWRDC, Nizamabad*

# Dear Dad

7

Dear dad!

Why didn't you teach me ?

how to cook, how to clean,

how to live as a maid to my husband,

how to smile for the sake of the husband,

how to live under husband's control!

so, others say I am lovely?

instead, you taught me how to stand firm

keep my spine straight

even I fail apart,

you taught me how to mend

broken things that society throws on me.

did you know then,

that I shall love my broken heart?



*Madhuri Peddapolla*

*Alumna*

*M.Sc. Molecular Microbiology*

*Nottingham Trent University*

*United Kingdom*

# Tiny Twinkling Star 8

Surrounded by drain flow
Covered in darkness and filth
Lead to a pessimistic mind.

The eye then caught the sight
Of a tiny twinkling flower
Amidst the darkened shades.

By passing the unpleasant
Its brightness melted my heart
And greeted by dancing.

The dazzling star
Spread much optimism
To be simple and to shine!

*K. Evangeline*
*B.Com. (CA) II year*
*TGSWRDC, Nizamabad*

# Mera Sahaara 9

Na Jane Zindagi Kaisi hoti tu na hoti toh
Khush Naseeb hogayi Zindagi tu hai toh
Khuda se ki thi guzaarish ke....
Mujhko na kar akela, de ek sahaara
phir tu ne mujh ko savaara
khuda ne behtar sonch Rakha tha mere liye
Isliye tujhe bhej diya mere liye
Mushkilon mein meri hamesha saath rahi
mujhe seedha raasta dikhaati rahi
Apni khwahishen daba kar meri Khwahish puri ki
Madad ke liye hamesha aage rehti
Apni pareshaniyan ka kabhi Zikr na karti
Khuda se hi Roro kar arz karti
na jaane kaise yeh sab kar leti
Aapa hai yeh meri, khuda Mere keliye karleti hai
na rahe khwahishein teri bhi adhoori
Tu na rahe kabhi akeli
Khwahishon ko teri puri main karun
tere saath main hamesha rahoon
teri har mushkil mein saath rahoon
tere vaaste main hamesha rahoon



*Samreen Firdous*

# میرا سہارا

نہ جانے زندگی  کیسی ہوتی تو نہ ہوتی تو
خوش نصیب ہوگیی زندگی تو ہے تو
خدا سے کی تھی گزارش کے
مجھ کو نہ کر اکیلا، دے ایک سہارا
پھر تو نے مجھ کو سوارہ
خدا نے بہتر سونچ رکھا تھا میرے لئے
اسلئے تجھے بھیج دیا میرے لئے
مشکلوں میں میرے ہمیشہ ساتھ رہی
مجھے سیدھا راستہ دکھاتی رہی
اپنی خواہشیں دبا کر میرے خواہشیں پوری کی
مدد کے لئے ہمیشہ آگے رہتی
اپنی خواہشیں دبا کر میرے خواہش پوری کی
مدد کے لئے ہمیشہ آگے رہتے
اپنی پریشانیوں کا کبھی ذکر نہ کرتی
خدا سے ہی رو رو کر عرض کرتی
نہ جانے کیسے یہ سب کر لیتی ہے
آپا ہے یہ میری ، میرے لئے کر لیتی ہے
نہ رہی خواہشیں تیرے بھی ادھوری
تو نہ رہے کبھی اکیلے
خواہشوں کو تیری پوری میں کروں
تیرے ساتھ میں ہمیشہ رہوں
تیرے ہر مشکل میں ساتھ رہوں
تیرے واسطے میں ہمیشہ رہوں

*Samreen Firdous*
*B.A. I year*
*TGSWRDC, Nizamabad*

# కవితలు

# 10

ఎడబాటు దాటి
ఎగతాళి మోసి
ఎదురీత చేసి
ఎదగాలి చూసి.

నీలి మేఘం నువ్వు
పిల్ల తెమ్మెర నేను
మన కలయిక చిరుజల్లై
పరిమళమే వెదజల్లె.

నేను నీకోసం
నువ్వు నాకోసం
ఇక ఏ నిమిషం
దూరానికి ఇవ్వకు అవకాశం.

నీవు
మురికి నీటివో
వర్ష బిందువో
ముత్యపు చినుకువో తేల్చుకో.
ఎందుకంటే,
అన్నీ నీరే, ఐనా వేరే!
ఆగిపోతే కలలే
అడుగు ముందుకు వేస్తేనే అవి కథలు

ఓ విద్యార్థి
నీ ప్రయాణంలో చుక్కాని నేను
నీ గమ్యం చేర్చే దారిని నేను
నీ విజయ గాథ రాసే సిరాని నేను
ఇలా ఎందరికో మార్గదర్శకానికై,
తపించే నిత్య విద్యార్థిని నేను.

ఎవరేమన్నా,
ఎదురేమున్నా,
ఎదలయ సైతం,
సడిచేస్తున్నా
ఆగకు నిమిషం,



గడిస్తే గతం,
అదే నువ్వు జయిస్తే,
నీ చరిత లిఖితం.

గడిపేస్తే గతం
గెలిస్తేనే అది జీవితం
అప్పుడే నీ చరిత లిఖితం

మరుపు రాదు
మునుపు లేదు
నీ తలపులోనే
మది ఊయలూగు

నీలి గగనం
నల్లని మేఘం
పచ్చని పైరు
పసిడి పూలే ఇంద్రధనస్సుతో పోటీ
పడుతుంటే,
నేను సైతం అంటూ
ఎర్రని సూర్యుడు,
తెల్లని జాబిలి,
పోటీకి సిద్ధమన్నారు.

మదిలో మెదిలే కల నీదే,
నిశిలో అయినా శశి నీవే
నీ చిరుదరహాసం ఎదురైతే
ఓ విహంగమై నే ఎగరాలే.

తరిమెను ఊహలు
తడిసెను కన్నులు
తడిమిన చేతులు
తలపులనాపునా?

కునుకు రాదు
కలత పోదు
కుదురు లేదు

నిన్నాపదు ఏ గొలుసు
నీ గమ్యమే గెలుపు

*Dr. Sushma Sukki*
*DL in Chemistry*
*TGSWRDC, Nizamabad*

# కవిత్వం

11

మాతృస్పర్శకై పరితపించే తొలి నాదం కవిత్వం
బిడ్డనూరడించ అలవోకగా తల్లిపాడే జోలపాట కవిత్వం
శ్రమజీవుల స్వేద బిందువుల నాదం కవిత్వం
మూగబోయిన గొంతుల ధిక్కార గళం కవిత్వం
అణచబడిన వర్గాల సమానత్వ ఘోష కవిత్వం
శ్రమ దోపిడి నెదిరించు ఎర్రసూరీడుల తిరుగుబాటు కవిత్వం
మనసులు మాట్లాడుకునే మూగ భాష కవిత్వం
తలపండినవారి అలవోకపు మాటలలో ఉంది అసలు సిసలు కవిత్వం
స్పందించే గుణం నీకుండాలి గానీ ఎందులో లేదు కవిత్వం
అంతటా నివిడీకృతమైన నిశ్శబ్ద విప్లవం కవిత్వం.



*Addagudi Umadevi*

# కబంధ హస్తాల విముక్తి

అది
కాలరాత్రి
సొంత గూటిలో పరాయి
బతుకు,

వయసుతో సంబంధం లేదు
వాయి వరుసలు లేవు
పసువుకన్నా హీనం
"వెట్టి" బతుకు

తన్నుకునొస్తున్న దు:ఖపు
కన్నీటి సాళ్ళు
చెంపకు చేయి కరువు

విలువల పలువలొలిచిన
కామాంధుల కౌగిట
కాళీమాతల కరాళనృత్యం
సలసలమరిగే నెత్తుటి
అచేతనస్థితి

ముంత పొగలు, లాగుల తొండలు,
సజీవ దహనాలు
మానాభిమానాల జాడే లేదు
ఊరంతా వల్లకాడు
శవాల కమురు వాసనలకు

చెరగని సాక్ష్యాలు
పాడుబడ్డ గడిలు

ఆరుగాలకష్టం
చెమట చుక్కల దోపిడీ
మిన్నుముట్టే ఆక్రందన
అంతా అరణ్యరోధన

"సంఘం"
తొలి పొద్దుపొడుపు
ఒక వీరుని మరణం
ఎర్ర సూరీడుల జననం

అంతటా నిశ్శబ్ధ విప్లవం
మొలిచిన కొత్త రెక్కలే
గెరిల్లా సైన్యాలు
రోకలి బండలు, కారంపొడులు
తలవంచిన నిజాము పిశాచి
దౌర్జన్య దమనకాండకు చరమగీతం
కబంధ హస్తాల విముక్తి
స్వేచ్ఛా వాయువుల
నవోదయం.

*Addagudi Umadevi*
*DL in Telugu*
*TGSWRDC, Warangal East College*
9908057980

# To Every Teacher 12

A teacher is a person
Who feels every child as their daughter and son,

A teacher is a person
Who lights up a candle to show the way,

A teacher is like the sky
Making our grades reach the skies,

A teacher is like water,
Quenching our thirst for knowledge,

A teacher is like the air
Giving us fresh life to live,

A teacher is like soil
Planting deep seeds of knowledge,

A teacher is like a sun
Enlightening us with education.



*Mahek*

# Become That Person

You work hard
You make money
You do it for yourself
But that's not life!

Step out and see
Seek for people
Who may need your help
You make their life better!

Be a sponge
Absorb all the negativity
Become that person
Who beautifully emit positivity!

Spread good thoughts
When you change someone's life
They don't give up because of you
That's the day when you really live!

*Mahek*
*B.A. I year*
*TGSWRDC, Nizamabad*

# లెక్క

13

ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయో లెక్కించలేము
చెట్టుకు ఎన్ని ఆకులుంటాయో లెక్కించలేము
కానీ, శిలలాంటి నిన్ను శిల్పంగా
నిలబెట్టే గురువులను,
మనసుతో లెక్కించగలము
లెక్కకురాని ఎంత సంపదున్నా
మరువలేని, మరపురాని
గురువే మిన్న.



*E. Kavya*

# శోకసంద్రం

స్వేదజలంతో సేద్యం చేసి,
పుడమినుండి పైరును పుట్టించిన రైతు
చిలుకనవ్వులలా పెరిగిన పైరు
పొట్ట నింపుకొని భారంగా ఊగుతుంటే
రైతు కళ్ళల్లో ఆనందం.
అర్థరాత్రి అడివంతా కారుచీకట్లు ఆవహించగా
ఆకాశం కారుమేఘమయమైంది
చెట్లు చేమలు ఊగిపోగా
జంతుజాలం వణికిపోయేలా
ఉరుములు, మెరుపులు
తెల్లవారితే పంట చేతికొస్తుందని
ఆనందంలో అన్నదాత
కానీ, కాలం కాటువేసింది
కుంభవృష్టి కురిసింది
ఏరులు వరదలై పొంగి పొర్లి
పంటచేలను నట్టేట ముంచేయగా
శోకసంద్రంలో విలవిలలాడాడు,
మట్టినే నమ్మిన రైతుబిడ్డ.

*E. Kavya*
*B.A. II year*
*TGSWRDC, Warangal East College*

# అమ్మ

14

సృష్టికి మూలం అమ్మ
ఇంటికి దీపం అమ్మ
ఆత్మీయతానురాగాలకు మారుపేరు అమ్మ
ప్రేమ, ఆప్యాయతల కలబోత అమ్మ
కనిపించే కరుణించే దేవత అమ్మ
ఎన్ని జన్మలెత్తిన ఋణం తీరని అపురూప వరం అమ్మ
అమ్మను ప్రేమించుదాం,
అమ్మతనాన్ని బతుకనిద్దాం!



*P. Anusha*

# నాన్న

బాధల్ని గుండెలో దాచుకొని
బాధ్యతతో కుటుంబాన్ని నడిపే సారధి నాన్న,

నలుగురిలో గౌరవ మర్యాదలను గలిగి
కుటుంబ గౌరవాన్ని నిలబెట్టే నాన్నే ఇంటికి పెద్దర్వాజ,

పండుగ పండుగకి పిల్లలకి మంచి బట్టలు కొనిస్తూ
సరిగ్గా దండెం నిండని నాన్న కామధేనువు,

ధైర్యానికి, త్యాగానికి నాన్నను
మించినవాడు ఇలలోలేడు,

కుటుంబం దేవాలయమైతే, పిల్లలు భక్తులైతే
పూజలందుకునే దైవస్వరూపం నాన్న,

నాన్నని అర్థం చేసుకుందాం
తన బాధ్యతని పంచుకుందాం.

*P. Anusha*
*B.Com. III year*
*TGSWRDC, Warangal East*

# My Reflection 15

I have no words
To express about your love,

When I login into this world
The first window I open is you,

You are not only my brother
You are more like my father,

If I am a kite in the sky
You are my steadfast thread,

When life gets tougher
You are my easiest way,

When I am in mother's womb
The first one to be excited is you,

There is no best friend other than you
There is no best brother other than you,

You are my only shade
And also my reflection.



*Papakshi*

# The Precious One

If I am the moon,
You are the sparkle that shines,

If I am a good film
You are the good director,

If I am a heart
You are the heartbeat,

A weapon is precious in the war
You are a shield to my precious life,

In this deceitful world
You are the only person I trust,

You are my role model
And also my great strength,

Life without you becomes dark,
Your presence makes it bright.

*Papakshi*
*B.SCS. (MSCs) II year*
*TGSWRDC, Nizamabad*

# నా మారాజు

16

అగో అటుజూడు!
సూరీడు ఇంకా పొడవనేలేదు,
మా ఇంట్లో ఉన్న కోడి పుంజు
కూత కూడా పెట్టలేదు,
నేను నిన్నరాత్రి గాయన
ఎదపైన్నే బండుకున్న.
గానీ పొద్దుగల్ల లేచే సరికి
గాయన నా పక్కన లేకపాయే!
అదిగో కండువా భుజానేస్కొని,
అరిగీ అరగని చెప్పుల జోడు తోడుక్కొని,
గటుజూడు! పచ్చగున్న పొలంలోకి పోతుండు.
గీ దొరగారు కాళ్లు గడపలోంచి
బయటకేసి, గా సూర్యుడిని లేపుతుండు.
యాప్పుల్ల నములుత్తా,
ఒక చేతిలో లుంగీ ఎత్తిపట్టుకొని,
దారెంట పలకరిస్తాడు నా పెదరాయుడు.
అగోజూడు! రోజంతా కారుటెండలో పోరాడి,
సూర్యుడికే అలసటొచ్చి అస్తమిస్తేనే గానీ
గీయన ఇంటిబాట పట్టడు.
యెప్పుడూ గుమ్మం కాడ ఎదురుజూస్తా,
నాకు తిన్నీకి ఏం దీస్కస్తాడో?
గైతే, రోజంతా కష్టపడినా,
గాయన మొకంలో సాయంత్రానికి
చిరునవ్వుని జూస్తా.
కాయలుగాసిన చేతితో నా రాజు
పెట్టే గోరుముద్దలు దింటా.
ఆకాశంలో చుక్కలు పొడుస్తుంటే,
మా నాయన ఎదమీద హాయిగా
నిద్రపోతా!



*R. Akhila*

# హాస్టల్ లైఫ్

నిద్రలోంచి ఉలికిపడే శబ్దాలు
పొద్దు పొద్దున్నే గ్రౌండు బెల్లు
గభగభ లేస్తూ తూడ్చే ఊసు కండ్లు
చకచక తొడిగే కాళ్ళ బూట్లు
కూరుకుతూ దిగే మెట్లు
ఆలస్యమైతే తీసే గుంజీలు
ఎంతకూ ఒడవని ఎక్సర్సైజులు
ఎప్పుడు ఇడుస్తారో అని ఎదురుచూపులు
వదిలితే కునుకు తీస్తూ కప్పే దుపట్లు
స్నానానికి పట్టే మన ఆయుధాలు
వచ్చి వేసుకునే చిక్కు జడలు
ఒక వైపు మోగే తినేటిబెల్లు
నోరుపొయేలా అరిచే దోస్తులు
తినేందుకు పట్టుకునే గిన్నెలు
నవ్వులో ముంచే మెస్సు మేడం తిట్లు
నచ్చకున్నా హాజరయ్యే ప్రేయర్‌లు
పి.టి. మేడం తిట్టినా చెవికెక్కని మాటలు
ప్రిన్సిపల్ గారి మాట
వినిపియకున్న ఊపే తలలు
జాతీయగీతం పాడినాక వెళ్ళి
కూర్చునే తరగతులు
అర్థంకాకున్న వినే పాఠాలు
కాలీ టైంలో పెట్టే ముచ్చట్లు
క్లాసులు ఎగ్గొట్టిపొయే లైబ్రరీలు
గేటుకాడ ఫోనుకోసం వెతుకులాటలు
దగ్గరికి రానివ్వని వాచ్‌మెన్‌తో పోట్లాటలు
శనివారం సినిమా కోసం పడే చింతలు
ఆదివారం కోడికూర కోసం ఉరుకులాటలు
తల్లిదండ్రులని చూసి వెదజల్లే నవ్వులు
సెలవులిస్తే చేసుకునే సంబరాలు
ఇవి మా గురుకులాల ముచ్చట్లు.

*R. Akhila*
*MSCs II year*
*TGSWRDC, Nizamabad.*

# కడతేరిన కల

# 17

మనోవేదనతో నలుగుతున్న ఓ విద్యార్థి!

కనాలనుకున్న నీ కలలు కాటికి చేరాయా?

తీర్చుకుందామనుకున్న నీ ఆశలు ఆవిరైపోయాయా?

నీకు తెలీదు ప్రపంచాన్ని ఏలాలనుకున్న నీ కలే

మెడలో ఉరితాడై భూమిలో కలిపేస్తుందని,

నాన్నకు తెలీదు తన భుజాలపై మోసిన నిన్ను

నీ పాడెను కూడా మోస్తాడని,

కలిసుందాం అనుకున్న నీ స్నేహితులకు

కనిపించనంత దూరం వెళ్ళిపోయావా?

కడతేరిపోయిన నీ జీవితంతో కన్నతల్లికి

కడుపు శోకాన్ని మిగిల్చిపోయావా!



*A. Gangothri*

*MPC III year*

*TGSWRDC, Nizamabad.*

# మినీ కవితలు

18

మొక్కలు నాటింది మా అమ్మానాన్నలు
నీరును పోసింది మా అన్నయ్యలు
పెంచి పెద్దజేసింది మా అక్కయ్యలు
ఫలాలను అనుభవించేది అనామకులు,
శ్రమదోపిడి వారసులు

పదాలు తెలియని పెదవులకు
అమృతవాక్యం అమ్మ
తన చల్లని నీడలో మొదలైంది
నా ఈ జన్మ.

రాగి కన్నా విలువైంది రజతం
రజతాని కన్నా విలువైంది బంగారం
బంగారం కన్నా విలువైంది వజ్రం
మరి అన్నింటి విలువను తెలిపేది విజ్ఞానం
విద్యాధనమే వెలకట్టలేని ధనం.

*Mandala Pravalika*
*B.A. II year*
*TGSWRDC, Warangal East College*

# సముద్రం

19

ఎగసిపడుతూ అలలు తీరాన్ని తాకినా
తాకిన క్షణమే నేను తిరిగేను
అలలు ప్రయత్నంతో తీరాన్ని చేరినా
చేరిన తీరంతో నిలవగలవా?

చంద్రుని వెన్నెల వెలుగు నీటిని మెరిపించినా
మెరిసిన నీరే విజృంభించేనుగా!
ఖనిజ వనరులను కడుపులలో దాచిన
కాలుష్యానికే నీవు చెలిమివయ్యేవు.

రవి కిరణకాంతికి ఆవిరై గగనానికి చేరి
తిరిగి పర్వమై భూమిన నిలిచేవు
నీ రాకతో భూగోళము సంతోషించిన
దానినే నీవు భయపెట్టగలవు

గలగల సవ్వడితో ఏరులై పారి
జలచరాలకు నీవు తల్లి వయ్యేవు
ప్రళయమై భూమిని కంపించినా
జీవరాశికి నీవు దాతవయ్యేవు!



*Anuvarsha Nayudu*

# ధరణి

బహూ సుందరమైన నీ రూపం
తరతరాల వనరుల సమూహం,
హరివిల్లు రంగులు పూసుకున్న నీ తనువు
మానవ ప్రయత్నాలకు ధరణి పుట్టిల్లు.

మొక్క నుండి వృక్షం వరకు
గులకరాయి నుండి ఎవరెస్టు వరకు
నీటి సరస్సు నుండి అగ్ని పర్వతాల వరకు
అన్నీ విషయాలు నీలోనే పురుడుపోసుకొనెను.

కీటకాల నుండి మృగాల దాక
బీళ్ళ భూముల నుండి పంట పొలాల దాక
ఆదిమానవుల నుండి మేధావుల దాక,
అన్ని నీయందునే ఉండును.

సహనము నశించిన చోట
పగుళ్ళవై బదులు నిచ్చేవు!
రైతు నాగలితో చీల్చినా
పంటనిచ్చి కడుపు నింపేవు.

"ఆది నుండి అంతం వరకు అంతా నీవే"

*Anuvarsha Nayudu*
*B.A. I year*
*TGSWRDC, Nizamabad*

# అమ్మ

20

మనం తన గర్భంలో ఉన్నప్పుడే ఇష్టపడేది అమ్మ
పురిటి నొప్పులు భరించి మన బోసి నవ్వులు చూసేది అమ్మ
మనం చిన్నతనంలో ఏ పని చేసినా ఓర్చుకునేది అమ్మ
మనం పుట్టగానే సంతోషపడేది అమ్మ
మనకు ఆది గురువు తానై అన్ని నేర్పించేది అమ్మ
మనకు బుడిబుడి అడుగులు నేర్పించేది అమ్మ
మనకు ఏ ఆపద వచ్చినా ఆదుకునేది అమ్మ
మనం అన్ని రంగాల్లో ముందుంటే ఆనందపడేది అమ్మ
మనల్ని అడగకుండానే అన్ని ఇచ్చేది అమ్మ
మనం ఉన్నత స్థాయిలో ఉండాలని మొదట కొరుకునేది అమ్మ
మనకు కష్టం వస్తే తల్లడిల్లేది అమ్మ
మనం ఏ స్థాయిలో ఉన్నా, మనల్ని గౌరవించేది అమ్మ
అలాంటి అమ్మకు
మనం ఉన్నత స్థాయిలో ఉండి ఆనందభాష్పాలను కల్గించాలి,
తన ఋణం తీర్చుకోవాలి.
ఇవన్నీ చేసిన నీకు పాదాభివందనాలు తల్లీ!



*Maggidi Maneesha*

# నాన్న కవిత

కనిపించే రూపం అమ్మ
కనిపించని దైవం నాన్న,
మనం పుట్టగానే బరువు అని అనుకోకుండ
మన బాధ్యతను స్వీకరించేది నాన్న,
మన కలల కోసం
తన కలను త్యాగం చేసేవాడు నాన్న,
ముందుండి నడిపించేది అమ్మ అయితే
వెనుకుండి ప్రోత్సహించేవాడు నాన్న,
మన కలల కోసం తను కూడబెట్టుకున్నదంత
దార పోసేవాడు నాన్న,
నా జీవితం సముద్రంలా వున్నా
పడిలేచే కెరటం నాన్న,
అమృతం కన్నా నాన్న ప్రేమ ఎంతో తియ్యనైనది,
ఈ జీవితానికి ఏం ఇచ్చి ఋణం తీర్చుకోగలను.

*Maggidi Maneesha*
*B.A. II year*
*TGSWRDC, Nizamabad*

# కవి

21

నేను కలం పట్టేంతవరకు తెలియదు
ఆ కలం పదం అవుతుందని,
నేను పదం మొదలు పెట్టేంతవరకు తెలియదు
ఆ పదం ముగుస్తుందనీ,
ఆ పదం ముగిసేంతవరకు తెలియదు
దానికి ఒక అర్థం ఉంటుందనీ,
ఆ అర్థం తెలిసేంతవరకు తెలియదు
కలానికి ఇంత శక్తి ఉంటుందని,
నేను కలం పట్టిన రోజు నాకు తెలియదు
నేను కవిగా ఎదుగుతాననీ,
నేను రాసిన అక్షరాలు చదివేంత వరకు తెలియదు
అది కవిత్వమనీ!



*M. Vaishnavi*

# చరవాణి

నేను చూడడానికి చిన్నగా ఉన్నా
నాలో కొత్త లోకాన్ని మీకు చూపిస్తాను,
నేను ఎన్నో రంగుల్లో ఉన్నా
నాలో ఉన్న రంగుల్ని మీకు చూపిస్తాను,
నేను ఎన్ని మోడల్లలో ఉన్నా
నన్ను చూసి అందరూ ఆకర్షితులవుతారు,
నేను మీ చేతుల్లో ఉంటే
అరచేతుల్లో ప్రపంచాన్ని చూడగల్గుతారు,
మీరు నన్ను సక్రమంగా వాడుకుంటే
మీకు గొప్ప సమాచారాన్ని అందిస్తాను,
మీరు నాలో మంచిని ఎంచుకుంటే
మంచి మనుషులుగా మారతారు!

*M. Vaishnavi*

# అమ్మ

అమ్మ ఒక కొవ్వొత్తి
తన శక్తిని తైలంగా మార్చి
తన శరీరాన్ని వత్తిగా మలచి
తనలోని బాధను భరిస్తూ
తను కుంగిపోతున్నా పిల్లల జీవితాల్లో
వెలుగు నింపాలి అనుకుంటుంది
అందుకే అమ్మ అమృతమూర్తి
అమ్మ ప్రేమ అద్భుతం
ప్రేమ అనేది అమృతం
అది అందరికీ పంచడం మహాద్భుతం
ప్రతీ నిమిషం నీకు తోడుగా ఉంటూ
నీకు ఏ కష్టం రాకుండా కాపాడుతుంది అమ్మ.



*M. Vaishnavi*

# కష్టం-విలువ

చదువు విలువ తెలిసినవాడు
చదవాలనుకుంటాడు,
చావు విలువ తెలిసినవాడు
బ్రతకాలనుకుంటాడు,
బాధ్యత విలువ తెలిసినవాడు
భరించాలనుకుంటాడు,
డబ్బు విలువ తెలిసినవాడు
కష్టపడాలనుకుంటాడు,
జీవితం విలువ తెలుసుకున్న వాడికే విజయం
కొన్నాళ్ళు కష్టం, కొన్నాళ్ళు సుఖం!

*M. Vaishnavi*

# అద్దం

నన్ను నేను చూసుకోవడానికి నువ్వున్నావు,
నా ఆలోచనలు నీతో చెప్పుకోవాలనుకున్నపుడు
నాకు తోడున్నావు,
నేను ఆనందంలో ఉన్నప్పుడు నా ఉత్సాహాన్ని
తెలుసుకోవడానికి నాకు తోడైనావు,
నేను బాధలో ఉన్నప్పుడు నా బాధని
నీ బాధగా సూటిగా చూయించావు,
నాకు మనసు ఉన్నా, నీకు మనసు లేకున్నా
నా స్వభావాన్ని చూయించడానికి నీడగా నిలిచావు.



*M. Vaishnavi*

# పుస్తకం

జ్ఞానోదయాన్ని నేర్పించే ఒక అద్భుతమైన నేస్తానివి
కొన్నివేల మంది జీవితాన్ని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడివి
దేశాభివృద్ధికి పాటుపడిన ఒక అద్భుతమైన పునాదివి
ఎందరో మహానుభావుల విజయానికి తోడ్పడిన స్నేహానివి
వేదాలు, ఇతిహాసాలను పరిచయం చేసిన సృష్టికర్తవి
సృష్టిని జయించిన ఒక గొప్ప ఆయుధానివి
ఎందరో జీవితాల్లోకి వెలుగు తెచ్చిన వెలుగు దీపానివి
ఏ దీపమైనా కాసేపు వెలిగి ఆరిపోతుంది
కానీ, పుస్తకమనే అద్భుతదీపం ఎప్పటికీ వెలుగుతూనే ఉంటుంది.

*M. Vaishnavi*
*B.Sc., B.Zc - III year*
*TGSWRDC, Nizamabad*

# *As a Butterfly* 22

She is a girl
Who screams in a crowd,
But, no one hears her screams,
She's surely sad, certainly bad.

Turned all her difficulties
Into great learns,
Her eyes drenched with tears
Though overcomes her fears.

Experiences of her pain
Are only known to her heart's vein.
But, she knew it within
She's gonna shine so bright
Even in the darkest of night.

So, she decided
Not to be a caterpillar through out her life,
But made her own wings
To fly as a butterfly!



*Beulah Roshini*

# *Journey*

From the colour of a rainbow
To the darkness of the universe,

From the wonderful laughter
To the deepest silence,

From the loud talks
To the lonely walks,

From surrounded with many
To habituating being alone,

From seeking happiness
To sleepless nights,
The journey wasn't so easy.

*Beulah Roshini*

# Loved by Few

I seek
As a flying bird in the sky,
But I don't know why?

I thought
Everyone loves me dearly,
But some left me clearly.

I hate
My life for a while,
Though I always carry a smile.

I laugh so rare,
Because everything around
Is not so fair!

I knew
That we are loved by few,
But no one will ever complete you.



*Beulah Roshini*

# To My True Friend

One true friendship became ages old
But it always shines like gold,

Born with different faces
Our smiles remain the same,

Laughing through the years
Sharing hopes and fears,

The unforgettable night outs
The laugh out loud,

The never ending talks
The long walks,

I looked up to you, when times were bad
I looked up to you, when I was sad,

I feel like I am blessed so much
To have a friend such!

Till the end
You are my true friend!

Beulah Roshini
*Alumna,*
*B.A in Public Administration,*
*TGSWRDC, Ibrahimpatnam*

# చీకటిలోని సూర్యకాంతి 23

ఒక path లేని పాత జీవితాన్ని
చూసి పారిపోయిన పిరికివాడివా!
చీకట్లో బందీ అయిన రవి కాంతిలా
చెమ్మగిల్లిన కన్నీళ్ళతో,
బంధించేస్తావా నీ కాంతి కిరణాలను ఇలా?
గడిచిన గతాన్ని తలచి
గాఢాంధకారంలో ఉండటం కన్నా,
పోకిరి మాటలు విని పారిపోవటం కన్నా,
ప్రతి పాతదనంలో నుండి
ఏదో ఒక path వెతికేదెవరు మరి?
మలచుకోలేవా నిన్ను నీవు మహాత్మునిగా?



*Ch. Vaishnavi*

# మాన్పరాని మసి

కలల్లో కన్నీరు వచ్చినా
కళ్ళల్లో కలతలు వచ్చినా,
కడదాక రాని తీరాలు
వెంటాడుతున్న భారాలు,
ఎన్నటికి కడకు చేరవు.
కఠినంగా వచ్చినా,
కంఠంలోని మాటలతో
మనసుకు పూసిన మసిని
తుడవటం వీలుకాదు.
జారిన మాటను
మారిన మనసును
జాగ్రత్తగా మునుపటిలా,
మళ్లీ అందంగా తీర్చిదిద్దలేం.

*Ch. Vaishnavi*

# ఎవరో అసలు?

నవ్వించే వారెవరో, నటించే వారెవరో?
అసలు అందరికన్నా ఆనందంగా ఉన్నోల్లు ఓల్లో!
నవాబులా? లేకా బికారులా?
ఈ అర్థం కాని అమాయకులను
ఆదుకునెదెవరో మరి?
దొరల ముసుగులో ఉన్న దొంగలా?
మోసగాల్ల ముసుగులో ఉన్న మంచోల్లా?
పిరికితనంతో పరుగెత్తించే ఫకీరును,
పరిహాసించే వారికి ప్రాయశ్చిత్తం చేయించేదెవరు?
వీరిని వేధించేదెవరు?
అసలు ఆపేది ఎవరు?
మొత్తాన్ని ముగించేదెవరు?
బికారులను బ్రతికించేదెవరు?
ఆదరించి ఆశ్రయమిచ్చి
ఆనందాన్ని పంచేదెవరో మరి!



*Ch. Vaishnavi*

# మట్టిలో మహారాజు !

రాతిలో రంకెలు వేసినప్పుడు రాజు అన్నారు,
భయంతో వణికినప్పుడు బికారి అన్నారు,
కలతలతో సంతోషంలేని రాజు అతను
మహారాజు, మహాత్ముడు అన్న నోటితో
మురికి వాడు, అంటరాని వానిగా నామకరణం చేసారు.
పరాయి వారు ఎన్ని అన్నా పెడచెవిన పెట్టి
పారను చేతిలో పట్టి, పట్టు వదలక పని చేసాడతను.
ఎందరు ఎన్ని అన్నా ఎడతెగక,
తనే ఎదగాలి అన్న ఆలోచన లేక,
ఎందరికో అన్నం పెట్టిన దాత అతను.
మనం మహమ్మారిలా మారి మీద పడగా,
మానలేని గాయంతో మడిలో మందును
కొంత కడుపులో వేసుకొని,
చిన్న పిల్లలు చెట్టుకు ఊయాల ఊగినట్లు
చేతితో ఉరితాడు కట్టి ఊయాల ఊగుతాడు.
ధైర్యంతో బతికితే బ్రతకనిచ్చేలా లేరని
భూగర్భంలో భద్రంగా నిదరోయాడు.

*Ch. Vaishnavi*
*B.Com. (CA) II year*
*TGSWRDC, Nizamabad*

# నాన్నగారు

24

నాన్న నాకు నడకని నేర్పారు
నన్ను నలుగురికి పరిచయం చేసారు
నాలో నమ్మకాన్ని నింపారు
నాకు ఆదర్శంగా నిలిచారు
ఆయనే నా "దశరథమహారాజు"
ఆ గొప్ప మనిషి మా నాన్న "గంగారెడ్డి గారు"
నన్ను గొప్పగా పెంచారు
నన్ను ప్రాణానికి ప్రాణంగా చూసుకున్నారు
తన గుండెలపై నన్ను మోసారు
ప్రపంచాన్ని ఆయన కళ్ళతో చూపించారు
నేను చేసే అల్లరి చిలిపిచేష్టలు భరించారు
నన్ను బాధ్యతగా తీర్చిదిద్దారు
సిరి సంపదల కన్నా విలువైన "శ్రీరామ చంద్రుడు"
మా కుటుంబానికి తను ఎంతో కాంతి
భాస్కర తేజస్సువంటిది ఆయన శాంతి.



*Shivagiri Rukmini*

# గమ్యం

గమ్యం చేరుకునే సమయంలో,
ఎదరుపడేది ఏదైనా
కంటపడేవి ఎన్నైనా,
కష్టాలను ఇష్టాలుగా భావిస్తూ
అవమానాలను ఎదురుకుంటూ
అడ్డంకులు తొలిగిస్తూ
భయాన్ని వదిలేస్తూ
నమ్మకంతో ముందుకు సాగుతూ
మనసును నమ్ముకొని కష్టపడితే
మనకు సాధ్యం కానిదంటూ ఏం ఉంటుంది?

*Shivagiri Rukmini*

# గురువు గారు

నా చిన్నతనంలో పాఠాలు చెప్పిన
మా గురువుగారు మాకు ఆదర్శం,
ఆయన మార్గంలో నడవడం
మాకెంతో ఇష్టం!
ఆయనే మా గురువు గారు డా॥ కాసర్ల నరేశ్‌రావు గారు
చిన్నారులను ఉత్సాహపరుస్తూ
వాళ్ళలో ప్రోత్సాహం నింపుతూ
చిన్నారులలో ఉన్న కవులను బయటపెడుతూ
ఆ చిన్నపిల్లల మనస్తత్వం భరిస్తూ
ఓపికగా నచ్చజెపుతూ
వాళ్ళతో ఎన్నో కవితలు అల్లిస్తూ
ఎన్నో పద్యాలు నేర్పిస్తూ
పద్యాలతో అంత్యాక్షరి ఆడిస్తూ
ప్రజలకు తెలిసేలా పత్రికలో
చిత్రాలను వేయిస్తూ
వాళ్ళను కలంపట్టే కవులుగా చేసారు.
ఆ గొప్ప మనిషి కాసర్ల "కవన కిరీటి"!
ఆ చిన్న చిన్న కవులు రాసినవే
"గుండారం గువ్వలు" గా ప్రసిద్ధి పొందాయి.
మా గురువుగారు ఎన్నో కవితలు రాస్తూ
చాలా శతకాలు రచిస్తూ
ఆయన ఎన్నో జాతీయ పురస్కారాలు పొందారు
చాలా మంది కవులకు నిదర్శనంగా నిలిచారు.



*Shivagiri Rukmini*

# వర్షం

వర్షం చినుకు భూమిపై పడుతున్నప్పుడు
ఆ భూమి వెదజల్లే సువాసనలు
చెట్లపై పక్షుల కిలకిలలు
చేన్ల పనిచేసే ఆడవాళ్ళ ముచ్చట్లు
ఆరుబయట కబుర్లాడే అమ్మమ్మలు
వానలో తడుస్తూ పనిచేసే తాతయ్యలు
పంట పొలాల్లో వరి నాటే నాన్నలు
వంట గదిలో వంటలు చేసే అమ్మలు
వర్షంలో నానుతూ పడవలతో ఆడే అక్కాచెల్లెళ్ళు
టీవిలో బొమ్మలు చూసే తమ్ముళ్ళు
కలిసికట్టుగా కూర్చొని భోజనం చేసే బంధుమిత్రులు
పల్లెల్లో పచ్చదనం, ప్రజల్లో చురుకుదనం
రైతన్న సంతోషం! ఊరంతా ఉత్సాహం!

*Shivagiri Rukmini*
*MSCs II year*
*TGSWRDC, Nizamabad*

# Nature's Silent Tears 25

I was inspired by lake poet's lore,
To wander through nature, to explore,
But what I saw brought tears to my eyes,
For nature now weeps beneath the skies.

I read of whispers in gentle breeze,
But now I see smoke from factories seize,
The air once pure, now choked with cries,
Of nature's pain, beneath polluted skies.

I read of pathways, a pleasure to tread,
But now they're strewn with plastic and dread,
The roads once clean, now marred with dust,
A testament to our broken trust.

I read of birds chirping, animals free,
But now they're caged, suppressed, not to be,
Their songs of joy turned into silent pleas,
For freedom lost, for nature's decrees.

Nature, our mother, with sky-line face,
Mountains for hands, land's warm embrace,
Her heart, the rivers, flowing with grace,
Now weeps in silence, a tear-streaked trace.

She losing her hands, the mountains mined,
Her feet, the land, with chemicals lined,
Her hair, the trees, for roads and homes,
Her heart, the rivers, now silent moans.



Its hard for her to breathe, her lungs filled with smoke,
Asthma of the Earth, a cruel joke,
When I seek her beauty, she beckons me,
To save her, to set her free.

Like a mother in her last breath, she pleads,
Not for herself, but for her children's needs,
Still she feels for us, her wayward kin,
It's our duty to save her, to begin.

To look after our mother, to heal her scars,
To mend her heart, beneath the stars,
For nature weeps, but hope remains,
In our hands, to break her chains.

***About the poem:***

*"Nature's Silent Tears" is a lyric poem. Lyric poetry is characterised by the expression of personal emotions or thoughts, often in a musical or song-like quality. The poems reflects deep feelings of sorrow and concern for environment, using vivid imagery and emotional language to convey the impact of pollution and environmental degradation.*

*The poem also has elements of elegy as it mourns the loss and suffering of nature, and pastoral poetry, which traditionally celebrates the beauty of nature but here contrasts it with the current state of environmental decline. It's a powerful piece that calls for reflection and action to protect and heal our natural world.*

*Ms. V. Ambika*
*DL in English*
*TGSWRDC, Karimnagar*

# నా శ్వాస

## 26

పుట్టగానే నన్ను చూసి ఎంతో మురిసినావు
నీ గుండెలపై ఆడించి మురిసినావు
ఎంతో అల్లారుముద్దుగా పెంచినావు
నా చిలిపి అల్లరిని చూసి ఆనందించినావు
నా కొంటె పనులను భరించినావు
మొదటి సారి నాన్న అన్న పిలుపుకి పులకరించినావు
నా తొలి నడకలో తోడై నడిచినావు
నా పాదాలకు రాయి తగలకుండ
నీ భుజాల మీద ఎత్తుకున్నావు
రాత్రి వేళల్లో కలిగే భయాన్ని దూరం చేసినావు
నన్ను ధైర్యవంతురాలిగా తీర్చిదిద్దినావు
చెడుకళ్ళు పడకుండా నన్ను రక్షించినావు
నీ ప్రేమ అనే రెక్కలతో నన్ను కప్పినావు
ఆ రెక్కల క్రింద ఎంతో హాయినిచ్చినావు
అందరిలో ఎలా నడుచుకోవాలో నాకు నేర్పినావు
నా కలలు నెరవేర్చేందుకు ఎంతో కృషి చేసినావు
అందరితో బంధుత్వం కలుపుకునే గుణాన్ని అందిచావు
నా కళ్ళ నుండి కన్నీటి బొట్టు రాలకుండా చేసినావు
నాకు బాధ వచ్చినప్పుడు పంచుకునే మిత్రుడిగా చేరినావు
నా ఓటమిని ఒప్పుకొని నన్ను ముందుకు ప్రోత్సహించినావు
అందరి కంటే ఎక్కువ మమకారం పంచినావు
ఏ లోటు లేకుండా అన్నీ అందించినావు
ఎన్ని కష్టాలు వచ్చినా చేయి వీడకుండ అండగా ఉన్నావు
నాకు రక్షక కవచంగా నిలిచినావు!



*Meesala Vaishnavi*

# మనస్సు

ఏదో తెలియని బాధ గుండెల్లో కలకలం రేపింది
బాధ మనసుని హత్తుకుపోయింది
మనస్సు మైళ్ళదూరం సాగిపోతుంది
కన్నీటి బొట్టు సముద్రపు అలలా ఉప్పొంగిపోతుంది
గొప్పలను వింటే మనసు పొంగిపోతుంది
అది ఓటమిని వ్యతిరేకిస్తుంది
లోలోన క్రుంగిపోతుంది
చెడుని దిగమింగుతూ కాలాన్ని గడుపుతుంది
చేయని తప్పుకు లోకం నిందిస్తుంది
ఏదో చేయాలని ఉన్నా
ఆ సమయం కోసం దీనంగా ఎదురుచూస్తుంది
మనసా, నీకెందుకు ఈ బాధ?

*Meesala Vaishnavi*

# గురువు

చదువుతో పాటు విలువలు బోధించిన గురువు నీవు
నాలో చీకటిని తొలగించిన వెలుగు నీవు
నాలో ప్రతిభ గుర్తించి ముందుకు నడిపిన గురువు నీవు
నాలో భయాన్ని తొలగించిన ధైర్యం నీవు
నాలో ఉన్న కళను ప్రపంచానికి చాటిన గురువు నీవు
నా కళను సాధించడానికి వచ్చిన తోడు నీవు
నాకు పాఠాలతో పాటు కవితలు నేర్పిన గురువు నీవు
నన్ను కవయిత్రిగా మలిచిన ఆచార్యులు నీవు
నాతోడుగా ఉండి నీడలా నడిచిన గురువు నీవు
ముళ్లబాట నుండి తప్పించి పూల బాటలో నడిపిన మార్గదర్శి నీవు
రేడియోలో పాటలు పాడించి, నన్ను నాకు కొత్తగా చూపిన గురువు నీవు
నా కళను బయటకు తెచ్చిన దైవం నీవు
పద్యాలతో అంత్యాక్షరి ఆడించిన గురువు నీవు
పద్యాలను కంఠస్థం చేపించిన పండితుడు నీవు
కలలో కూడా అనుకోని స్థాయిలో నన్ను నిలిపిన గురువు నీవు
ఇవ్వన్నింటితో నన్ను తీర్చిదిద్దిన దైవమా,
ఈ కవిత అంకితం నీకు!



*Dedicated to* **డా॥ కాసర్ల నరేష్ రావు**
జెడ్.పి.హెచ్.ఎస్., గుండారం.

*Meesala Vaishnavi*

# గెలుపు

జీవితంలో ఓటమి అనేది చేదు జ్ఞాపకం
జీవితంలో విజయం అనేది ఒక్కటే క్షణం
ఆ క్షణం కోసం ఎదురుచూస్తాం మనం
మన విజయమే మనకు బలం
ఆ బలమే మనకు ఆయుధం
ఆ ఆయుధంతో ఓటమి అనే చీకటిని
చేధిస్తాం, గెలుపుని సాధిస్తాం
ఆ గెలుపు కోసం కష్టాన్ని కడదేరుస్తాం
కలత పడకుండా కన్నీరుని దాటేస్తాం
బాధలెన్ని బంధించినా,
ఆ చిక్కులని తెంచుకొని బయటికొస్తాం
మా గెలుపుని ప్రపంచమంతా చాటేస్తాం!

*Meesala Vaishnavi*
*B.Sc., MSCs II year*
*TGSWRDC, Nizamabad*

# అమ్మ

27

అమ్మ ప్రేమ ఒక పువ్వులా వికసిస్తూ ఉంటుంది,
ఆ పువ్వు ఎంత పరిమళంగా ఉంటుందో
స్వచ్ఛమైన అమ్మ ప్రేమ అలాగే ఉంటుంది.
తన కష్టాన్ని కళ్లల్లో దాచి
మనసులో మనకి ప్రేమని పంచి,
మన కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ
మన కృషిని తెలిపేదీ అమ్మ!
కమలం లాంటి ప్రేమను పంచేది
కడుపులో పెట్టుకొని చూసుకునేది అమ్మ!
కడుపులో కాలుతో తన్నితే బాధను భరించి,
ఆ కాళ్ళకి మువ్వలు కట్టేది అమ్మ!
నీ ప్రేమ ఎన్ని జన్మలెత్తిన
సరితూగనంత నాకు పంచి,
నేను దీపం అయితే దాని వెలుగు నీవై,
ఆ వెలుగు బాటలో నన్ను ముందుకు నడిపి,
నాకు తోడు, నీడై, నన్ను ప్రోత్సహిస్తూ,
నన్ను ఉన్నత స్థాయిలో ఉంచావు అమ్మ!
నువ్వు లేని నేను ప్రాణం లేని దేహం.
ప్రపంచంలో గొప్పగా ఉండేది ప్రేమే,
కానీ, ఆ ప్రపంచాన్ని గొప్పగా ప్రేమించేది అమ్మ!
ఈ భూగోళం కన్నా అమ్మ ప్రేమ ఎంతో మిన్న!



*Santhaji Varsha*

# అన్న

అమ్మలోని అనుబంధాన్ని
నాన్నలోని నమ్మకాన్ని కలిపి పంచే ప్రేమే అన్న!
అన్నింట్లో నా వెనకాల వుండి
నన్ను ముందుకు నడిపించే నా నీడే అన్న!
నన్ను కళ్ళల్లో పెట్టుకొని కంటికి రెప్పలా
ఎల్లప్పుడు తోడై వుంటూ
నా కలలు తన కళ్ళతో చూసి
నా గమ్యానికి చేర్చేవాడే అన్న!
తను కష్టపడి మా కలల్లో ఆనందాన్ని చూసి
నమ్మకమైన ప్రేమను జీవితాంతం పంచేవాడే అన్న!
అమ్మలా నాకు తోడై నీడై వుంటూ
నాన్నలా నాకు నమ్మకాన్ని ఇస్తూ
కష్టాలన్నీ చెప్పుకునే స్నేహితుడిలా ఉండేవాడే అన్న!
చిరునవ్వులను పంచుతూ
మంచి బాటలో నన్ను నడుపుతూ
అమ్మలోని మొదటి అక్షరం
నాన్నలోని చివరి అక్షరం కలిపితే
వచ్చే నిలువెత్తు బంగారం అన్న!

*Santhaji Varsha*

# నాన్న

నా తప్పులను సరిదిద్దుతూ
నన్ను సరైన బాటలో నడిపావు నాన్న,
నా గుండె చప్పుడు నువ్వై
నా దేహంలో ప్రాణంలా ఉన్నావు,
నువ్వు లేని జీవితం
ప్రాణం ఉన్న శూన్యం లాంటిది,
ఆకాశంలో చుక్క ఎలా వెలుగుతూ ఉంటుందో
నువ్వు ఉంటే నా జీవితం అలాగే వెలుగుతూ ఉంటుంది.
నా గురువు నువ్వై నన్ను ముందుకు నడిపావు
నా వెనుక నువ్వుండి నా తప్పులను సరిదిద్దావు.
ఏదైనా కల్మషం లేనిది వుందీ అంటే
అది నువ్వు పంచే ప్రేమే.
నా రక్తం ఒంట్లో ఎలా ప్రవహిస్తూ ఉంటుందో
అలా నువ్వు ఉంటే నా జీవితం
జ్యోతిలా ప్రకాశిస్తుంది.
నువ్వు నాకు ఇచ్చిన ఈ బంధం
ఎప్పటికీ వీడని ఓ అనుబంధం.



*Santhaji Varsha*

# స్నేహం

నన్ను నన్నుగా గుర్తించి
నాతో ఎల్లప్పుడూ ఉండి
నమ్మకంగా నన్ను ముందుకు నడిపించి
బంధం అనే విలువ నాకు పరిచయం చేసింది!
నా తప్పులను తెలిపి, ఖండించి
చీకటి బాటలో వెలుతురులా వచ్చి
ఆ వెలుతురిని నాకు పరిచయం చేసి
ఎల్లప్పుడూ శ్రేయోభిలాషిగా తోడుండి
నాకు బంధువులా తోడై ఉండేదే స్నేహం!

*Santhaji Varsha*
*B.A. II year*
*TGSWRDC, Nizamabad*

# 28

तुम मनकी पीडा क्या समझो - तुम प्रीत निभाना क्या जानो

तुम आग लगाना सीखेहो - तुम आग बुझाना क्या जानो

औरो को रूलाना सीखे हो - आसु बहाना तुम क्या जानो

अब और सतावोना हमको - लो हम हारे तुम जीते हमसे

जिस राह में संग - संगा चलनाथा - संग जीना था - संग

मरना था उय राह में अकेला घ्रोड गये सातनिभाना तुम क्या जानो



*Shruthi*

आज कल लोग पेरो से नही दिसाक से चलने लगेहै
खुद किसी काबि नही इसीलिए दुसरोसे जलनेलगे है ।

जानाहि था तो आयेहि क्यु - रुलानाहि था तो हसाएहि क्यु
मर - मर के जीनातो सिखहि चुकेहो - भुलना सिखानापये कयु

हमारे लिये कोयि खुषिया व्यांगे ये हमे मांजुर नहि
मांगी हुयी खुषियो से किसका भला होता है जो तकदीर
मै लिखा होता है वो जरूर अदा होता है ।

इस दुनिया के किसी कोने मे इतना मजां नैहै
जितना एक बार उटके सोने मै है।

मेरे जींदगी मे कोयि गम नै होता अगर तकदीर लिखनेका
हक मेरि मैं कोहोता - वो खुद रोयगी महर तुमहै हसायेगी
मैं पे कभी गुस्त मत करना क्युकी मैं कि एक दुआ जींदगी बनादेगी ।

*Shruthi*
*MSCs I year*
*TGSWRDC, Nizamabad*

# కవితలు

29

కన్నీటి భారం
కన్నీళ్ళకు వెల లేకున్నా
వేదన మాత్రం ఉంటుంది
వేడుకోవాలనిపిస్తుంది దేవున్ని
నాకు ఈ జీవితం వద్దని!

మనసులో బాధ
గుండెలో బండ
కళ్ళకు కన్నీళ్ళు
వినలేని చెవులు
చలనం లేని శరీరం
మాటల్లేని మౌనం
ఆశలేని ప్రాణం
క్షణంలో ఆగిపోయే జీవితం
నేటితో మాయం నీ దేహం
కొన్నాలుంటాయి జ్ఞాపకాలు
అయినా ఉన్నవారికే శోకం!



నువ్వు ఎంత మంచి వాడివైన
పక్కవాని దృష్టికి చెడ్డవాడివే
నువ్వు చచ్చేదాక నీ మంచి ఎవరికి తెలియదు
నీ మంచితనం నీకు పేరు తెస్తుంది
నిన్ను కాపాడుతుంది!

*M. Shruthi*

నీకు సలహాలు ఇచ్చేవారు ఎందరో
కానీ నీతో ఉండే వారు కొందరే
నీ తల్లితండ్రులో?
లేక నీ ప్రియమైనవారో?

పాద రక్షలు
పాద రక్షలు నిన్ను కాపాడుతాయి
అవి నిన్ను మోస్తాయి
నువ్వు ఎటు వెళ్లినా నీతో వస్తాయి
నువ్వు మురికి వాడలో తిరిగినా నీతోనే ఉంటాయి
నువ్వు తొక్కినా భరిస్తాయి
నువ్వు అవమానించినా సహిస్తాయి.

ఆలోచన
ఆలోచిస్తే చెయ్యగలవు అనంతం
ఆలోచనలోనే ప్రపంచం చుట్టేయగలవు
ఆలోచన మంచి అడుగుకు సూచన
అదే ఆలోచన గొప్పదైతే
నీ జీవితాన్నే మార్చేస్తుంది.

*M. Shruthi*
*B.Com. III year*
*TGSWRDC, Nizamabad*

# అమ్మ ప్రేమ

30

నీటికి రంగు లేదు
గాలికి రూపం లేదు
మా అమ్మ ప్రేమకు
మరణం లేదు!

కిరణానికి చీకటి లేదు
మా అమ్మ ప్రేమకి అంతం లేదు!

ఎండాకాలంలో వేడిగా ఉంటుంది
చలికాలంలో చల్లగా ఉంటుంది
మా అమ్మ ఒడిలో హాయిగా వుంటుంది.

అమ్మ అంటే ఇష్టం
మరిచిపోవడం కష్టం
విడిచిపోతే నష్టం
నువ్వు దొరకడం నా అదృష్టం



*K. Deepika*

# స్నేహం

స్నేహమంటే రెండు గోడల మధ్య ఉండేది కాదు మిత్రమా
మనసులో పుట్టి, మట్టిలో కలిసేంత వరకు కలిసి వుండేది.

గాలికి రూపం లేదు
నీటికి రంగు లేదు
నా స్నేహితురాలు తన జీవితంలో
నన్ను మరిచే సందేహమే లేదు.

పెన్నులో ఇంకు అయిపోతే సహజంగానే కొనుక్కోవచ్చు
పుట్టిన మనిషి సహజంగానే మరణించవచ్చు
నమ్మిన మిత్రురాలిని మరచిపోవడం అంత
సహజం కాదు మిత్రమా.

*K. Deepika*
*B.Com. (CA) III year*
*TGSWRDC, Nizamabad*

# కరోనా

31

అందమైన ప్రపంచంలో అల్లకల్లోలం సృష్టించింది
భూతంలా వచ్చింది, కోట్ల ప్రాణాలను మింగింది
వరదలా వచ్చింది, నష్టంలో ముంచింది
స్వచ్ఛమైన ప్రకృతిలో విషము
బంధాలను, బంధుత్వాలను దూరం చేసింది
విద్యార్థులకు చదువును దూరం చేసింది
కార్మికులకు జీవనోపాధిని దూరం చేసింది
అన్నదాతలకే కరువును పరిచయం చేసింది
ప్రపంచానికి ప్రాణభయాన్ని కలిగించింది
వెలుతురులో ఉన్నా, చీకటి బ్రతుకులు చేసింది
ప్రాణాలను కోల్పోయినవారింట దు:ఖాన్ని మిగిలించింది.
ఆడపిల్ల అమ్మ కాబోతున్న మధురక్షణాలు
సంతోషంలో మునిగిపోతున్న కుటుంబం
సాఫీగా సాగుతున్న జీవితంలో పిడుగుపడింది
ఒంటరి సాహసాన్ని పరిచయం చేసింది
ప్రసవంలో కుటుంబానికి దూరం చేసింది
తల్లి స్పర్శకు బిడ్డను దూరం చేసింది
ముద్దాడే అదృష్టానికి దూరం చేసింది
మరువలేని అనుభవాలుగా మిగిలించింది



*K. Rajeshwari*

# డాక్టర్

పరోక్షంగా ప్రాణం పోసేది దేవుడైతే
ప్రత్యక్షంగా ప్రాణం పోసేది వైద్యుడు
తమ కుటుంబాన్ని వదిలారు
మహమ్మారితో పోరాటం చేసినారు
నిరంతరం తమ వృత్తికై సేవ చేసారు
కుటుంబం వదిలిన వారితో తోడున్నారు
కరోనా వచ్చిన బిడ్డను గుండెలకు హత్తుకున్నారు
తన బిడ్డకు దూరమయ్యారు
వ్యాధిని నివారించే వైద్యుడు వ్యాధికి గురయ్యాడు
అలాంటి వారి శ్రమకు ఇవే నా వందనాలు.

కుటుంబానికి దూరంగా ఉన్నారు
ప్రజలే తమ కుటుంబం అనుకున్నారు
రాత్రింబవళ్ళు తేడా లేకుండా
ప్రజల రక్షణకై కాపలా కాసారు
ప్రజలను బయటకు రానివ్వకుండా
వారు జాగ్రత్త పడ్డారు
మన జాగ్రత్తలకై వారు శ్రమపడ్డారు
అలాంటి శ్రమను ధారపోసినవారే
మన రక్షకులు.

*K. Rajeshwari*

# అమ్మ

రెండు అక్షరాల పదం కాదు
ఈ సృష్టిని కాపాడే దైవం
నిస్వార్థంగా పంచే ప్రేమకు మూలం
మన కోసం త్యాగం చేసే మన ప్రాణం
కొవ్వొత్తిలా కరిగిపోతూ వెలుగునిచ్చే దీపం!



*K. Rajeshwari*

# అమ్మ అందం

ఆరు నెలల పొడుగున పండించే పంట
చేతికందిన రైతన్న కళ్ళలో ఆనందంలాగా,
బార్డర్ నుండి తిరిగి వచ్చిన సైనికుడి
భార్య పెదవులపై చిరునవ్వులాగా,
అంత అందంగా ఉంటుంది మా అమ్మ.
అందమైన మా అమ్మ అందానికి ఏది సాటిరాదు!


*K. Rajeshwari*
*MSCS II year*
*TGSWRDC, Nizamabad*

# అమ్మ అంటే! 32

తెలియని లోకంలోకి తీసుకొచ్చింది నువ్వే
ఎలా నడవాలో నేర్పించింది నువ్వే
మంచి, చెడులు చెప్పింది నువ్వే
నేను ఈ స్థాయిలో ఉండటానికి కారణం కూడా నువ్వే
నువ్వు ఇచ్చిన ఇంత మంచి కానుకకు
నేను ఇవ్వాలనుకున్న కానుక
నీ ప్రేమకు సరిపోదేమో అమ్మ!



*M. Nithyasri*

# నాన్న

నా జీవితం ఇంత బాగుంటుందని అనుకోలేదు

నీ అడుగు జాడల్లో నన్ను నడిపించావు

నాకు ఏ ఆటంకం వచ్చినా నీవు తోడున్నావు

నాకు ఏమైనా అయితే, నీవు ఉన్నావనే ధైర్యాన్ని ఇచ్చావు

నాకు జీవితం అంటే ఏంటో నేర్పించావు

నాకు ఈ లోకంలో ఒక వెలుగులా నిలిచావు

ఈ జీవితానికి చాలు ఇంత గొప్ప ప్రేమ.

*M. Nithyasri*

# పుస్తక పునాది

ఓ పుస్తకమా!
అందరి మంచి కోరే ఓ నేస్తమా!
చిన్నప్పటి నుంచి పెద్దయ్యేదాక నీవే అన్నీ నేర్పించావు
మంచి విషయాలు ఎన్నో చెబుతావు
ఒక మనిషి ఎలా బ్రతకాలో చూపించావు
గొప్పవాళ్ళు కావడానికి కారణం కూడా నువ్వే
మనిషి బాధను తెలుసుకుంటావు
రైతు, సైనికుడు, పేదవారి కష్టాలను చూపిస్తావు
నిన్ను చూస్తే ఎన్నో ఆలోచనలు
నిన్ను చదివితే ఎన్నో విషయాలు
నీ గురించి మాట్లాడితే ఎన్నో అనుభవాలు
నీతో ఉంటే ఎన్నో జ్ఞాపకాలు.



*M. Nithyasri*

# ఇదే జీవితం

మనుషులు అందరూ ఒక్కటే అంటారు
కానీ ఎవరికి ఎవరు తోడు ఉండరు
అందరినీ నా అనుకోకు
వారే నిన్ను వదిలేస్తారేమో?
మంచితనం అందరిలో ఉండదు
కొందరు నా అనుకుంటారు
మరి కొందరు నాకెందుకు అనుకుంటారు
మంచితనం ఎక్కువయితే, మనవాళ్లే మన శత్రువులవుతారు
ఏది ఏమైనా కానీ, జీవితం చాలా చిన్నది
అందుకు మనం ఎప్పుడైనా నవ్వుతూ
అందరిని నవ్విస్తూ ఉండాలి
కానీ నవ్వుల పాలు కాకూడదు.

*M. Nithyasri*

# ఊరు

ఇదో పల్లె ప్రకృతి
చాలా విశాలమైన స్థలం
చుట్టు పక్కల పచ్చనిచెట్లు
ఆ చెట్ల మధ్యలో ఉండే చెరువులు
చెరువులో వచ్చే అలల శబ్ధం
చేపల ఆట పాటలు
ప్రొద్దున లేవగానే మొదలయ్యే పిచ్చుకల శబ్ధం
అందమైన పంటపొలాలు
అన్ని రకాల కులాలు–మతాలు కలిసి నివసిస్తూ
కలిసి మెలిసి ఉండేదే
ఆ అందమైన పల్లెటూరు.



*M. Nithyasri*

# స్నేహం

ఓ మిత్రమా,

నాకు ఒక తల్లిలాగ తోడున్నావు

నన్ను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపావు

నా ఆపదలో నీవు నాకు నీడలా నిలిచావు

నా సంతోషమే, నీ సంతోషం అని కోరావు

నీ విలువైన సమయాన్ని నాతో గడిపావు

నీవు నాకు దొరికిన గొప్పవరం.

*M. Nithyasri*

*MSCS I year*

*TGSWRDC, Nizamabad*

# పేగు బంధం

33

నన్ను నవమాసాలు మోసావు

నీ గర్భమును చీల్చుకొని నన్ను కన్నావు

నువ్వు లేకుంటే ఈ భూమిపైన నా అడుగులు పడేవా?

నేను నీ వేలు పట్టుకొని నడిచే దానినా?

నీ రక్తపు చుక్కలతో, గుండె కోతతో

నీ ప్రాణాలు లెక్క చేయకుండా

ఈ కొత్త ప్రపంచాన్ని చూపించావు.

నీ కన్నా గొప్పది ఈ సృష్టిలో మరొకటి ఉండదమ్మ.



# ఆడజన్మ

ఆడపిల్ల అనేది ఇంటికి దీపం,
దానిని ఆర్పేస్తే
వచ్చే తరానికి ఎలా కాంతినిస్తుంది?
ఆ కాంతినిచ్చే దీపం
ఆడపిల్ల అని తెలిసి,
పురిటిలో చిదిమేస్తే
ఒక ఆడజన్మ అంతరించిపోతుంది.

# ఓటమి

జీవితంలో ఓటమి అనేది సహజం,
నేను ఓడిపోయాను అనే భయంతో ఉండకుండా
నేను గెలవగలను అనే సంకల్పం నీలో ఉంటే
ఓటమే నిన్ను చూసి భయపడి వెళ్ళిపోతుంది,
ఒకసారి ఓడిపోగానే జీవితం ఆగదు.
ఓటమి అనే భావనను తొలగించి,
నువ్వు అనుకున్నది సాధించే వరకు నువ్వే నిదురపోవు.



# తిరిగిరాని కాలం

జీవితం అనేది ఒక గొప్ప వరం,
జీవితం మొదలు కావాలన్నా, ముగించాలన్నా,
కాలమే నిర్ణయిస్తుంది.
ఉన్న సమయాన్ని వృధా చేయకు,
వృధా చేసిన కాలం మళ్ళీ తిరిగిరాదు.
నీ జీవితంలో నువ్వు ఏది కోల్పోయినా,
ఏదో ఒక నాడు సాధిస్తావు.

# నాన్న నీ అడుగుజాడల్లో

నాన్న నువ్వు నాకు ఎంతో ఇష్టం
నువ్వు ఉన్న చోటు నాకు స్వర్గం
నువ్వు లేని చోటు నాకు నరకం
నా అడుగుల్లో తోడవుతావు
నీడలా నా వెంటుంటావు
నాకు ఏ కష్టం వచ్చినా
నా వెనుక ధైర్యంలా ఉంటావు
నువ్వు లేని లోకం అంతం
నువ్వు చూపించే ప్రేమ అనంతం.

*B. Bhagya*
*B.Com III year*
*TGSWRDC, Nizamabad*

# ప్రతిబింబం

34

ఎవరూ తెలియని వయస్సులో తోడైనావు
నేస్తముగా నాకు ఎదురైనావు
నా గుండె చప్పుడుగా నిలిచావు
నా ప్రాణమే నీవు అయినావు
నా ఆనందానికి కారణం నీవు
బాధను మైమరిచే దైవం నీవు
మౌనాన్ని మరిచే అల్లరి నీవు
కష్టాన్ని తీర్చే సంతోషం నీవు
కన్నీటి ధారలను మాయం చేసినావు
ప్రతి అడుగులో తోడై నడిచావు
అన్నింటిలో నాకు అండగా నిలిచావు
ఒంటరితనాన్ని దూరం చేసి నవ్విస్తావు
విద్యలో గురువై బోధిస్తావు
ఎంతమంది వచ్చినా నిన్ను మరువను అన్నావు
అమ్మలా ప్రేమను పంచినావు
అక్కలా నన్ను ఆదుకున్నావు
నా రహస్యాలను భద్రపరుస్తావు
ఎంత దూరంలో ఉన్నా బంధాన్ని వీడలేవు
నా ఓటమిలో తోడయిన కన్నీళ్ళు నీవు
ఎల్లప్పుడు నన్ను ప్రోత్సహిస్తావు నీవు
నా సుఖదు:ఖాలు పంచుకుంటావు నీవు
నా జీవితంలో సాక్షిగా సాగుతున్న వెలుగు నీవు
చీకటిలో ఎదురైన కాంతి నీవు

ఎవరు ఎన్ని అన్నా నేను ఉన్నా అంటావు
నా తప్పులని క్షమిస్తూ నా వెంట ఉన్నావు
నా మనసులో నాటుకుపోయిన వ్యక్తి నీవు
ఎప్పుడు నీదై ఉంటావు నీవు
నా విజయానికి గమ్యం చూపినావు
కల్మషం లేకుండా విజయాన్ని ఆనందిసావు
మన దేహాలు వేరయినా మన మనసు ఒకటే అన్నావు
ఎన్ని అడ్డంకులు వచ్చినా నిన్ను విడువను హృదయమా
నా క్షేమాన్ని కోరుకునే శ్రీలక్ష్మివి నీవు
ఈ కవిత నీకు అంకితము.



*Chiluka Akshitha*

# కార్మికులు

సూర్యుడు కంటే ముందే ఉదయించి
సమాజం కోసం శ్రమ పడుతారు మీరు,
ఆకలిని మరిచిపోయి
అందరికోసం ఆలోచిస్తారు మీరు,
అందరిని ఆరోగ్యంగా ఉంచడానికి
మీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు మీరు,
ఎన్ని కష్టాలు వచ్చినా మరిచిపోయి
ప్రజలందరికీ మేలు కోసం శ్రమిస్తారు మీరు,
జనమే నీ ప్రాణమని తలిచే
అందరికీ ఆదర్శం మీరు,
కుటుంబమే కాదు లోకమే
లక్ష్యంగా భావించారు మీరు,
లోకంలో ఆనందానికి
కారణం అయ్యారు మీరు,
రాత్రి-పగలు తేడా లేకుండా జీవితాంతం
జనం కోసం పోరాడుతారు మీరు,
ఒకరోజు కూడా విశ్రాంతి లేకుండా
ఎల్లప్పుడూ పనిచేసే శ్రామికులు మీరు,
డబ్బే జీవితం అని కాకుండా
నా బాధ్యత అని అనుకుంటారు మీరు,
చెడ్డ పనులను చీదరించుకొని
ముందుకు సాగిపోతారు మీరు,
కరోనా అనే మహమ్మారికి
ఎదురు తిరిగిన పౌరులు మీరు,
దేశం కోసం ప్రాణాలు విడిచి
వీరులుగా నిలిచిపోయారు మీరు,
దేశం కోసం పోరాడే కార్మికులారా
మీ పాదాలకు వందనాలు, జోహార్లు!



*Chiluka Akshitha*

# క్రోధం

నా ప్రేమ విడదీస్తావు
నన్ను బాధ పెడుతావూ
అందరిలో నన్ను దోషిగా నిలదీస్తావు
అందరిలో నన్ను చెడుగా మారుస్తావు
క్షణంలో వచ్చి బంధాన్ని విడదీస్తావు
నువ్వే నన్ను శత్రువుగా మార్చేస్తావు
నా జీవితానికి అడ్డుగా నిలుస్తావు
నా హృదయాన్ని గాయపరుస్తావు
నా అనే వారి నుండి దూరం చేస్తావు
అనుక్షణం నన్ను పట్టి పీడిస్తావు
నా విలువను బూడిదలో కలిపేస్తావు
చెడ్డ పేరుకి కారణమై కనిపిస్తావు
నాకు చీకటిని పరిచయం చేస్తావు
యముడిలా నన్ను శిక్షిస్తావు
నా మొహంలో చిరునవ్వును చెరిపేస్తావు.

*Chiluka Akshitha*
*B.Sc. (MSCS) II year*
*TGSWRDC, Nizamabad*

# నాన్న

35

నా అక్షరంతో
నా సంతోషంగా మారిన గమ్యం నాన్న
నా ప్రేమలోని అనుభవంగా
మారిన గొప్ప జ్ఞాపకం నాన్న
నా జీవిత విజయాన్నే తన జీవిత గమ్యంగా
మార్చుకున్న సంతోషం నాన్న
ఎన్ని చీకట్లు వెలుగుని ఆపిన అమావాస్యలోనైనా
అద్భుతంగా కనబడే గొప్ప వెలుగు నాన్న
పువ్వులాంటి ఆడపిల్ల జీవితానికి
కొమ్మలా అండగా నిలబడే ధైర్యం నాన్న
నా అడుగులని తీర్చిదిద్దిన
గొప్ప ఆలోచన నాన్న
తెల్ల కాగితం లాంటి నా జీవితాన్ని
అర్థవంతంగా మలచిన గొప్ప పదం నాన్న
నా జ్ఞాపకాలను సంతోషంగా మలచిన
గొప్ప అనుభవం నాన్న
నా అణువణువున నీ అనుభవాన్ని నింపుకొనే
నా అందమైన జీవితం నాన్న
నే పలికే పదాలలో నా పెదవిపై
సంతోషాన్ని ఇచ్చే గొప్ప పదం నాన్న
నా చిన్ని చిన్ని పాదాలకు
పూల బాట వేసిన రంగు రంగుల ప్రపంచం నాన్న.



*Jyoshna*

# నేను, నా గమ్యం

శూన్యంలోని చిన్న దివే ప్రపంచమంతట వెలుగులా
మొగ్గను వీడిన వికసించే రంగు రంగుల పువ్వులా
ప్రశ్నలకే ఎదురు వచ్చే అర్థవంతమైన సమాధానంలా
విరామాలు వదిలేసిన అంతులేని దారావాహికలా
తుఫానులనే ఎదురుకునే బలమైన వృక్షంలా
ఇలా నీ గమ్యాన్ని నువ్వు ఎదురుకున్నప్పుడే
ప్రపంచాన్ని జయిస్తావు.



*Jyoshna*

# అనుభవం

అక్షరాన్ని అర్థవంతంగా మార్చిన పదభావం అక్షర అనుభవం
కాగితంలోని పదాలను లోకానికి పంచడం కాగిత అనుభవం
లోకానికి పగలు, రాత్రులు వస్తూ ఉండడం లోక అనుభవం
చీకటిలో కన్నీళ్ల ఒంటరితనం మనసు అనుభవం
వికసించే పుష్పానికి ఈ ప్రపంచ పరిచయం అనుభవం
ఊహించే మనసుకి ప్రతి ఊహ ఒక్కో అనుభవం
ఒంటరి జీవనానికి గెలుపు తోడు ఒక అనుభవం
కాలం ఇచ్చిన ఏ జ్ఞాపకం అయిన మనిషికి అనుభవమే.



*Jyoshna*

# నాన్న

మనిషికి ధనం ఉంటే ధనవంతుడు మాత్రమే అవుతాడు
కానీ, నాన్న ఉంటే ప్రతి అమ్మాయి విజయవంతురాలు అవుతుంది.

చీకటి ఉన్నంత మాత్రాన వెలుగు రాదని కాదు
కానీ, వెలుగు మాత్రమే అర్థం చేసుకుంటే చీకటి విలువ అర్థం కాదు.

నా పాదాలు నడవడానికి నీ పాదాలు కందిపోయేలా కష్టపడ్డావు
నీ పాదాలకు పువ్వులా మారడమే నా విజయం.

నా నీడ అప్పుడప్పుడైన నన్ను విడిచి వెళ్ళిపోతుంది
కానీ, ఇప్పుడు మాత్రం నీ తోడు నాకు నీడలా మారింది.

*Jyoshna*
*MZC III year*
*TGSWRDC, Karimangar*

*“Life shrinks or expands in proportion to one’s courage.”*

*- Anais Nin*

# Coming Soon

*Telescope, Issue 8*
*February 2025*



SCHOOL OF
EMERGING WRITERS

TGSWREIS